
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 58 | ది.6-5-2024 | విజయవాడ | సోమవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## చంద్రబాబు, లోకేష్ పై కేసు నమోదు

**విజయవాడ,మే 5 (వార్తాప్రభ) :** ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై జరుగుతున్న ప్రచారంపై ఈసీ ఆదేశాలతో సీఐడీ దర్యాప్తు ప్రారంభించింది. చంద్రబాబు, లోకేష్ లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎ1గా చంద్రబాబు, ఎ2గా నారా లోకేశ్ పేర్లను చేర్చింది. ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ఈ చట్టంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఫిర్యాదుపై ఈసీ ఆదేశాల ఫలితంగా సీఐడీ విచారణ ప్రారంభించింది.

# ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి బదిలీ

● ఏపీలో అత్యంత కీలక పరిణామం ● ఎన్నికల ముంగిట ఏకంగా డీజీపీపై బదిలీ వేటు ● వెంటనే విధుల నుంచి రిలీవ్ కావాలంటూ ఈసీ ఆదేశాలు ● రేపు ఉదయం 11 గంటల్లోపు ముగ్గురు డీజీ ర్యాంకు అధికారుల జాబితా పంపాలన్న ఈసీ



**విజయవాడ, మే 5 (వార్తాప్రభ) :** ఏపీలో ఎన్నికలు మరో 8 రోజుల్లో జరగనున్న నేపథ్యంలో, నేడు అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ డీజీపీ కె.రాజేంద్రనాథ్ రెడ్డిని ఎన్నికల సంఘం బదిలీ చేసింది. విపక్షాల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న ఈసీ... ఈ మేరకు చర్యలు తీసుకుంది. విధుల నుంచి తక్షణమే రిలీవ్ కావాలని డీజీపీని ఆదేశించింది. రాజేంద్రనాథ్ రెడ్డికి ఎన్నికల విధులు కేటాయించకూడదని ప్రభుత్వానికి ఈసీ స్పష్టం చేసింది. కింది ర్యాంకు అధికారికి బాధ్యతలు అప్పగించాలని తన ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి డీజీపీ నియామకం కోసం ముగ్గురు డీజీ ర్యాంకు అధికారుల జాబితాను రేపు ఉదయం 11 గంటల లోపు పంపాలని ప్రభుత్వాన్ని కోరింది.

# కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రశాంతంగా రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

● వేసవి నేపథ్యంలో ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు ● ఈ నెల 7న అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఏర్పాట్లు ● ఈ నెల 7, 9 తేదీల్లో ప్రత్యేక బృందాల ద్వారా హెూం ఓటింగ్ ప్రక్రియ ● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** కట్టుదిట్టమైన ఏర్పాట్లతో రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు.నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలోని కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ డిల్లీరావు ఆదివారం పరిశీలించారు. వేసవి నేపథ్యంలో చేసిన ప్రత్యేక ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలో తొలిరోజు శనివారం చిన్నచిన్న సమస్యలు ఎదురైనా.. వాటిని వెంటనే సరిదిద్ది ప్రక్రియ సాఫీగా సాగేలా చేసినట్లు తెలిపారు. రెండోరోజు ఆదివారం మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వెల్లడించారు. తొలిరోజు కేంద్రీకృత ఫెసిలిటేషన్ సెంటర్‌లో దాదాపు 1,300 మంది ఓటు హక్కు వినియోగించుకోగా.. జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 వేల మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసినట్లు వివరించారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందినవారితోపాటు ఎన్‌టీఆర్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ ఇతర జిల్లాల్లో ఓటు ఉన్నవారు కూడా ఓటు హక్కును వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఇతర జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ అక్కడ ఫారం-12 సమర్పించి, ఎన్టీఆర్ జిల్లాలో ఓటు ఉన్న సిబ్బంది ఆయా జిల్లాల్లోనే ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని.. ఎందుకంటే వారికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ లను ఆయా జిల్లాలకు పంపడం జరిగిందని, వారి డేటా కూడా అక్కడే వుంటుందని వివరించారు. ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఫారం-12, పోస్టల్ బ్యాలెట్ మార్పిడి చేసుకోవడం జరిగిందని.. ఇదే విధంగా ఈ నెల 10న పోల్డ్ బ్యాలెట్స్‌ను మార్పిడి చేసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌తో పాటు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో ఆర్‌వోల ఆధ్వర్యంలోనూ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు సేవలు అందిస్తున్నట్లు వివరించారు. 4న పీవో, ఏపీవోలు తమ శిక్షణ కేంద్రం వద్దే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం ఉపయోగించుకున్నారనిఇదే విధంగా 6న కూడా అవకాశం ఉంటుందన్నారు. ఓపీవోలు, ఇతర ఎన్నికల సిబ్బంది 4, 5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకున్నారని.. వీరు 6న కూడా ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. అవసరమైతే ఏడో తేదీన కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంపై ఒత్తిడి తగ్గించేందుకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలోనూ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని.. ఇదే విధంగా అవసరం మేరకు అదనపు సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12లోని లోపాలు వల్ల 13న జరిగే పోలింగ్ లో సమస్యలు ఎదురవుతాయని.. అందువల్ల ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఓటు హక్కు వినియోగానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

**7న అత్యవసర సేవల సిబ్బంది ఓటింగ్‌కు ఏర్పాట్లు:** ఈ నెల 7న ఫెసిలిటేషన్ కేంద్రాల ద్వారా అత్యవసర సేవల సిబ్బంది (ఏవీఈఎస్)కి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఫారం-12డీ ద్వారా దరఖాస్తు చేసుకున్న డాక్టర్లు, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, ఆర్‌టీసీ, రైల్వే తదితర అత్యవసర సేవల సిబ్బంది ఆ రోజున పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయొచ్చన్నారు. 7, 9 తేదీల్లో హెూం ఓటింగ్ ప్రక్రియను ప్రత్యేక బృందాల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. హెూం ఓటింగ్‌కు 1,052 మంది దరఖాస్తు చేసుకున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎస్ఈవో యూవీ సుబ్బారావు, డ్వామా పీడీ కె.సునీత, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

# నవ మాఫియాలే జగన్ రెడ్డి నవరత్నాలు

● పదవి కోసం ఎంతకైనా తెగించే దుర్మార్గుడు జగన్. ● పాపాపు సొమ్ముతో పెద్దిరెడ్డికి కొవ్వెక్కింది ● పెద్దిరెడ్డి, ఆయన తమ్ముడు, కొడుకు ముగ్గురు కలిసి చిత్తూరు జిల్లాను దోచేశారు ● పెద్దిరెడ్డిని మంత్రిని చేసింది దోపిడీ చేయడానికా? ● కూటమి ప్రభుత్వం వస్తే ఆగేది సంక్షేమ పథకాలు కాదు..ఆగేది మీ భాధలు, జగన్ దోపిడీ ● జగన్ కి రోషం ఉంటే లాండ్ టైటిలింగ్ యాక్టును బేషరతుగా రద్దు చేయాలి ● తంబళ్లపల్లెకు అగ్రీ ప్రాసెసింగ్ యూనిట్లు తీసుకొస్తాం ● తంబళ్లపల్లె ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**తంబళ్లపల్లె,మే 5 (వార్తాప్రభ) :** రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డిని గెలిపించాలి. ఈ నియోజకవర్గంలో ముసు-రుకాపు కులస్తులు ఎక్కువగా ఉన్నారు. అందుకే ఆ కులాలనికి చెందిన జయచంద్రారెడ్డికి ఇక్కడ టికెట్ ఇచ్చాం. ఎన్టీఏ ఎంపీగా పోటీ చేస్తున్న కిరణ్ కుమార్ రెడ్డిని తాకే ధైర్యం ఎవరికైనా ఉందా? కిరణ్ కుమార్ రెడ్డికి అనుభవం ఉంది. కిరణ్ కుమారెడ్డి ముందు పాపాల పెద్దిరెడ్డి బచ్చా. పాపాపు సొమ్ముతో, నడమంత్రపు సిరితో పెద్దిరెడ్డికి కొవ్వెక్కింది. ఆంబోతు మాదిరి తయారయ్యాడు. ఈ రోజు నిండు గర్భిణీ మా ఊరికి నీరు కావాలని అడిగితే..ఆమెపై పెద్దిరెడ్డి గూండాలు దాడి చేశారు. ఆ అమ్మాయి త్రాగునీరు అడగటమే చేసిన పాపామా? మన ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి ఆ నిండు గర్భిణీని ఆసుపత్రికి తీసుకెళ్లి చేర్పించే పరిస్థితి వచ్చిందంటే మీరే అర్థం చేసుకోవాలి. నిండి గర్భిణీపై దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు. దేవుడు స్క్రిప్ట రాసేశాడు. గెలిచేది మనమే. చిత్తుచిత్తుగా ఓడిపోయేది వైసీపీ.

**పెద్దిరెడ్డి, ఆయన తమ్ముడు, కొడుకు ముగ్గురు కలిసి తంబళ్లపల్లెను దోచేశారు..** తంబళ్లపల్లెలో 600 మంది తెలుగు తమ్ముళ్లపై అక్రమ కేసులుపెట్టారు. పాలిచ్చే ఆవును వదులుకుని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. అనుభవిస్తున్నాం. నేను 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశాను, కిరణ్ కుమర్ రెడ్డి మూడున్నరరేళ్లు ముఖ్యమంత్రిగా చేశారు. జగన్ రెడ్డి, పాపాల పెద్దిరెడ్డి లు హుందాతనం మాదగ్గర చూసి నేర్చుకోవాలి. నేను తలచుకుని ఉంటే పెద్దిరెడ్డి పుంగనూరులో తిరిగేవాడా? నువ్వు పెద్ద మొనగాడివా? నీ కొమ్ములు విరుస్తా. ఈ రాష్ట్రం నీ బాబు జాగీరా? తంబళ్లపల్లె నీ తాతా జాగీరా? నువ్వు పుంగనూరులో ఎమ్మెల్యే అయ్యి మంత్రి కావాలి. నీ తమ్ముడు వలసపక్షి ఇక్కడ తంబళ్లపల్లికి రావాలి. నీ కొడుకు ఎంపీ కావాలి. ముగ్గురు కలిసి దోచేయాలి. అడిగితే దాడులు చేస్తారా? హంద్రీనీవా కాలువ ఉన్నా గండికోట నుంచి సమాంతరంగా కాలువ తీస్తున్నాడు పెద్దిరెడ్డి. హంద్రీనీవాను ఎండబెట్టాలని కుట్ర పన్నాడు. ఇదే దారిలో నేను పూతలపట్టుకు వెళుతుంటే..అంగళ్లులో దాడి చేశారు. 45ఏళ్లుగా అంగళ్లుకు వస్తున్నా. అంగళ్లుకు వస్తూనే ఉంటా..అడ్డం వస్తే సైకిల్ తో తొక్కిచ్చుకుంటూ పోతా. తమాషా పడొద్దు. పెద్ద పెద్ద కుటుంబాలు ఇక్కడ రాజకీయాలు చేశారు. నల్లారి, కలిచెర్ల, గట్టు ఫ్యామిలీలతో పోల్చుకుంటే నువ్వెంత? తమ్ముళ్లు మీరు బానిసలుగా బ్రతకాలనుకుంటున్నారా? మీ భవిష్యత్తును అందకారం చేయాలని చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన నాపై దాడి చేస్తే..మీరు ఊరుకుంటారా? ఈ బడుగు, బలహీన వర్గాల జనాలు ఈ దుర్మార్గుల చేతుల్లో బలైపోవాల్సిందేనా? 7 నెలల గర్భిణీ నీళ్లు అడిగితే దాడి చేస్తావా? నీ ఆంబోతుల చేతుల్లో నా ఆడబిడ్డలు బలైపోవాలా? ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలే. 7 రోజులే సమయం ఉంది. అందుకే హాలో తంబళ్లపల్లె..బాయ్ బాయ్ ద్వారకానాథ్ రెడ్డి. హాలో తంబళ్లపల్లి...సిద్ధమా? రోషమున్న తమ్ముళ్లు మీసం మెలెయ్యండి. మీ జోలికి మేం రాము అని చెప్పండి..మా జోలికి వస్తే వదిలిపెట్టం అని చెప్పండి. తంబళ్లపల్లిలో జయచంద్రారెడ్డి గెలుస్తున్నాడు...ఆంబోతును తరిమి తరిమి కొడుతాడు.

**పెద్దిరెడ్డిని మంత్రిని చేసింది దోపిడీ చేయడానికా?..** పెద్దిరెడ్డికి మంత్రి పదవి ఇచ్చింది టీడీపీ వాళ్లపైన అక్రమ కేసులు పెట్టడానికే. కాంట్రాక్టులు ఈయనకే కావాలి. కిరణ్ కుమార్ రెడ్డి ఏనాడు కాంట్రాక్టు పనులు చేయలేదు. 22 ఏళ్లు ముఖ్యమంత్రులుగా చేసిన కుటుంబం నాది. 45 ఏళ్లు రాజకీయాలు చేసిన కుటుంబం. ఏనాడు ఒక్క కాంట్రాక్టు చేయలేదు. ఎర్రచందనం మాఫియాతో ఎర్రచందనం దొంగతనం చేసిన వారికి సీట్లు ఇవ్వడానికి జగన్ రెడ్డి. సిగ్గుందా అని అడుగుతున్నా? ఇసుక, మైనింగ్ ఇలా ఏది దొరికితే అది దోపిడీ చేశారు. జిల్లాలో ఒక్క క్వారీ అయిన ప్రజల చేతుల్లో ఉందా అని అడుగుతున్నా? మంత్రిని చేసింది దోపిడీ చేయడానికా? . ఆవులపల్లి రిజర్వాయర్ లో పేదల భూములను ఉన్నపళంగా లాక్కున్నారు. భూములు అక్రమంగా లాక్కుని ప్రాజెక్టులు కడుతారా?. ప్రజల భూములు తీసుకోవాలంటే నష్టపరిహారం చెల్లించాలి.

## కష్టపడి పని చేసే ఉగ్ర నరసింహారెడ్డిని ఆదరించండి : మాజీ మంత్రి దేవినేని





**కనిగిరి,మే 5 (వార్తాప్రభ) :** కనిగిరి నియోజకవర్గం పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో ఆదివారం మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు టిడిపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ అభివృ ద్ధికి అహర్నిశలు కృషి చేసే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. అవినీతి పాలనను ఈ రాష్ట్రం నుండి తరిమి కొట్టాలని, 500 రోజు లుగా కనిగిరిలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం గొప్ప విశేషమని, మండుటెండలో 45 వేల మంది నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు అంటే ఆ రోజే ఉగ్ర నరసింహ రెడ్డి విజయం ఖరారు అయిందని, ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో 70 శాతం ఇళ్లకు తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేసిన నాయకులకు కార్యకర్తలకు దేవినేని ఉమామహేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాశిరెడ్డి కాలనీకి చెందిన 22 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరగా ఉగ్ర నరసింహ రెడ్డితో కలిసి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ పాలన చాలా అవసరం

● కొండపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థుల రోడ్ షో



**ఇబ్రహీంపట్నం,మే 5 (వార్తాప్రభ) :** ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో దేశంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అవసరమని అన్నారు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి భార్గవ్ మరియు మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బోర్ర కిరణ్. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్లగా దేశంలో రాష్ట్రంలో అధ్వానంగా పాలన నడుస్తుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా ప్రజలకు చేసింది శూన్యమని తెలిపారు. ప్రజలను కష్టాలు పాలు చేసే పాలన తప్ప వారి పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. మైలవరం నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేగా దేవినేని ఉమా, వైసీపీ ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ ఏమీ చేయలేకపోయారని.... జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలో మాత్రమే జరిగిందని అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నోసార్లు అర్జీలు పెట్టిన ఇరుకుగా ఉన్న ప్రధాన రహదారిని అభివృద్ధి చేయలేకపోయారని, అదేవిధంగా డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ నుంచి వస్తున్న బూడిద పై కనీస చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలమయ్యారని మండిపడ్డారు. వసంత కృష్ణ ప్రసాద్ కనీసం ఐటిఐ కాలేజీ తీసుకురాలేకపోయారని, దేశం మరియు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పాలన రావాలని ప్రతి ఒక్కరు ఆలోచించి హస్తం గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా బుర్ర కిరణ్ ను, ఎంపీగా భార్గవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ ఏర్పాటు చేసి రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## Format C-1

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**
**(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate : **UPPALA RAMESH @ RAMU S/o RAM PRASAD D.No.3-24, KUDURU VILLAGE, PEDANA MANDAL, KRISHNA DT.**
Name of Political party : **YSR CONGRESS PARTY**
Name of Election : **LEGISLATIVE ASSEMBLY OF STATE OF ANDHRA PRADESH**
*Name of Constituency : **74 PEDANA**

**I, UPPALA RAMESH** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of the court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief Description of offence(s) | Name of Court & Date(s) of orders | Description of Offence(s) & Punishment imposed |
| a). | | FIR No. with name and address of police station Concerned. | FIR No.171 of 2018 Pedana P.S. | Not Applicable | Not Applicable |
| b). | | Case No. With Name of the Court | CC No.1306 of 2020 Judicial First Class Magistrate, Special Mobile Court, Machilipatnam, summons not yet served in the case. | Not Applicable | Not Applicable |
| c) | | Section(s) of concerned Acts/ Codes involved(give No. of the section.e.g section of IPC, etc) | Sec.341, 143, 506, R/w 149 of IPC | Not Applicable | Not Applicable |
| d) | | Brief description of offence | Unlawful Assembly for wrongful restreaint and Criminal intimidation with common intention with 21 others | Not Applicable | Not Applicable |
| e) | | whether charges have been framed (mention YES or No) | No | No | Not Applicable |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

**Note:** (1) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in news papers should be in font size of at least 12.

**Sd/- UPPALA RAMESH**
**YSR CONGRESS PARTY**
**74 PEDANA**

# గడ్డం వంశీకృష్ణ కు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపక వృత్తిదారుల సంఘం మద్దతు



**పెద్దపల్లి,మే 5 (వార్తాప్రభ) :** కోటపెల్లి మండలం, సర్వాయిపేట్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం చెన్నూర్ నియోజకవర్గం కార్యదర్శి ఈర్ల రాజన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయులు మాజీ కేంద్ర మంత్రి పెద్దపెల్లి ఎంపీ గడ్డం వెంకటస్వామి మనమడు మరియు చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ కి కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వచ్చారన్నారు. వారు నిరంతరం నిరుపేదల అభివృద్ధి కోసం పరి తపించే మంచి మనసున్న వ్యక్తి, యువ నాయకుడు అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో గడ్డం వంశీకృష్ణ కి చేతి గుర్తుకు ఓటు వేసి మంచి మెజారిటీ తో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సర్వాయిపేట గ్రామంలో గ్రామ ప్రజలలో అవగాహన కల్పిస్తూ గెలుపు కోసం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఖాకా అభిమానులు, కుల సంఘ నాయకులు ఐక్యంగా కలిసి సైనికుల్ల పనిచేసి భారీ మెజారిటీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మయ్య నాయక్, రాజు యాదవ్, రమేష్ యాదవ్, గట్టయ్య యాదవ్, లింగన్న, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఐదవ వారం గాంధీనగర్ లో హరివిల్లు ఫౌండేషన్ వారిచే మజ్జిగ పంపిణీ



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** గత నాలుగు వారాలనుంచీ ప్రతి ఆదివారం దాహార్తులకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరివిల్లు ఫౌండేషన్ ఐదవ వారం కూడా ప్రజలకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఐదవ ఆదివారం గాంధీనగర్ లోని రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురుగా ఉదయం 11బీ00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటలవరకూ వేసవి తాపంతో ఇబ్బంది పడుతున్న పాదచారులకు, వాహనచోదకులకు చల్లటి మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కోశాధికారి ఎం. రవి కుమార్ మాట్లాడుతూ గత నెలరోజులుగా హరివిల్లు ఫౌండేషన్ ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామని, ప్రత్యేకించి ఆదివారాలు మజ్జిగ పంపిణీ చేయడానికి కారణం సెలవు రోజుల్లో కూడా ఇంతటి ఎండలో రోడ్లపైకి జనాలు వస్తున్నారంటే ఎంతో అత్యవసరమైతేనే వస్తారని, అలాంటివారికి తాము చేసే మజ్జిగ పంపిణీ సేవ వల్ల ఎండ తీవ్రత నుంచి కొంతవరకైనా ఉపశమనం కల్గించినట్టు భావిస్తున్నామని తెలియచేసారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ఎండ తీవ్రత పెరిగినా కానీ మరో రెండు నెలల వరకూ ఇలా ప్రతివారం మజ్జిగ పంపిణీ చేస్తూనే ఉంటామని, మా ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూసిన సేవాభావం కలిగిన వ్యక్తులు కొంతమంది మేము కూడా సహకరిస్తామని ముందుకురావడం హర్షణీయం అని అన్నారు. ఇంతటి ఎండలో సైతం సేవలందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డాక్టర్ శరత్ కుమార్, సీనియర్ సభ్యులు ఎం.బాలసూర్యనారాయణ, శ్రీమతి ఎం శ్యామల, పి.సతీష్ కుమార్, ఇమ్మడి భార్గవ్ తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

# ఆనాటి జ్ఞాపకాలకు 14 ఏళ్లు!!

- ఒకచోట చేరి ఆడి పాడిన 2010 డిగ్రీ బ్యాచ్
- గౌతమి సాయి కాలేజ్ ప్రతి క్లాస్ రూమ్ జ్ఞాపకమే
- మధుర అనుభూతులు పంచుకున్న నాటి నేటి మిత్రులు



**పెద్దపల్లి/ గోదావరిఖని,మే 5 (వార్తాప్రభ) :** ఆనాటి జ్ఞాపకాలకు 14 ఏళ్లు పూర్తి అయ్యాయి అంటే కాలం ఎంత వేగంగా అడుగులు వేస్తున్నదో అంటూ ఒకరిని ఒకరు పలకరించుకొని మధుర అనుభూతులు పంచుకున్నారు 2007వ సంవత్సరంలో గౌతమి సాయి డిగ్రీ కళాశాలలో చేరి 2010 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన ఆనాటి.... నేటి మిత్రులు. ఈ మేరకు ఆదివారం గోదావరిఖనిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఆనాటి డిగ్రీ విద్యార్థులంతా పక్క ప్లాన్ చేసుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆడి పాడి నాటి జ్ఞాపకాలను తలచుకొంటూ ఆనంద ఆకాశంలో విహరించారు. ఓల్డ్ స్టూడెంట్స్ మీట్ ఫర్ ది ఎంజాయ్ పేరిట ఎక్కడెక్కడో స్థిరపడిన వారందరూ కలుసుకున్నారు. లెక్చరర్లు, కళాశాల ప్రిన్సిపల్ కృషి వలన జీవితంలో ఉన్నతమైన స్థానాలలో స్థిరపడినట్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. శివకుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, రాజీవ్ గాంధీ, సంధ్యారాణి, అపర్ణ యాదవ్ తదితరులు కార్యక్రమం "సక్సెస్ ఫుల్"గా కొనసాగడానికి చక్కటి ఏర్పాటును చేసినట్లు తెలిపారు.

# ఉప్పులూరు లో టిడిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**కంకిపాడు,మే 5 (వార్తాప్రభ) :** మండలంలోని ఉప్పులూరి గ్రామంలో ఆదివారం పెనమలూరు నియోజకవర్గం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆదివారం బోడె ప్రసాద్ తనయుడు బోడె వెంకట్ రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట రామ్ మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం కోసం కూటమి నాయకులు, కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుజనాచౌదరి స్పీడ్ తట్టుకోలేని వైసీపీ ఫ్యాను రెక్కలు ధమాల్



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** ఎన్నికల సమరం తుది అంకంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి సుజనా చౌదరి స్పీడ్ కు వైసీపీ ఫ్యాను రెక్కల్లో బెంబేలెత్తుతోంది. పశ్చిమ నియోజకవర్గంలో సుజనా సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రతి రోజూ ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను, కష్ట సుఖాలను అడిగి తెలుసుకుంటున్నారు. తానున్నానంటూ భరోసా ఇస్తున్నారు. బైక్ డ్రైవ్ చేసిన సుజనా ప్రచారంలో భాగంగా స్వాతి థియేటర్ రోడ్ లో బైక్ డ్రైవ్ చేశారు. యువతలో ఉత్సాహాన్ని నింపారు. మొదటిసారిగా ఓటు వేసే యువత సరైన నాయకుడిని ఎన్నుకోవాలంటూ పిలుపు ఇచ్చారు. ఓటును దుర్వినియోగించకుండా సమర్థత సామర్థ్యం ఉన్న నాయకుడిని ఎన్నుకోవాలి అని సూచించారు. యువత భవిష్యత్ కోసం కార్యాచరణ రూపొందించామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్ గా సుజనా ప్రచారంలో భాగంగా ఆటో డ్రైవర్ అవతారం ఎత్తారు భవానీపురంలో ఓ ఆటో డ్రైవర్ తో ముచ్చటించారు సమస్యలను తెలుసుకున్నారు. ఆటో డ్రైవ్ చేసి భరోసాగా ఉంటానని అభయ మిచ్చారు. భవానిపురంలో ఆదివారం గద్దె రామ్మోహన్ రావు పార్క్ ను సందర్శించారు. ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్ అసోసియేషన్ నిర్వాహకులతో ముఖాముఖి మాట్లాడి వాళ్ళ సమస్యలను ఓపిగ్గా విన్నారు. అధికారంలోకి రాగానే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పొట్నూరి రాము సెక్రెటరీ కృష్ణారెడ్డి శివ మిత్ర బృందం పాల్గొన్నారు. శివాలయం సెంటర్లోని భవాని టవర్స్ ను సందర్శించారు. అపార్ట్మెంట్ వాసులతో ముచ్చటించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పున్నమిఘాట్ వద్ద గల లోటస్ లెజెండ్ అపార్ట్మెంట్ వాసులను కలుసుకున్నారు. లోటస్ లెజెండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెనుమాటి జనార్ధన్ సెక్రెటరీ అమర శ్రీనివాస్ సుజనాకు ఘన స్వాగతం పలికారు. అపార్ట్మెంట్ వాసుల సమస్యలను సుజనా విన్నారు. సలహాలు సూచనలను స్వీకరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీలో అన్ని రంగాలను జగన్ ధ్వంసం చేశారని సుజనా దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మద్దతిచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుజనా విజ్ఞప్తి చేశారు.

# భవానిపురంలో రామ్ రాజ్ కాటన్ షోరూం ప్రారంభం

- రామ్ రాజ్ దుస్తులు ఎంతో హుందాగా ఉంటాయి
- దుర్గగుడి ఈవో కె ఎస్ రామారావు ప్రశంసలు



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** స్థానిక భవానిపురం లోని స్వాతి రోడ్ లో రామ్ రాజ్ కాటన్ కంపెనీ నూతన షో రూమ్ ను ఆదివారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. ఎస్. రామారావు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలకు పేరెన్నిక కన్న రామ్ రాజ్ కాటన్ ఎంతో విశిష్టమైనదని కొనియాడారు. తాను కూడా గతంలో శ్రీశైలం దేవస్థానం ఈవో గా పనిచేసిన నాటి నుంచి నేటి వరకు దేవస్థానం విధుల్లో ఎల్లప్పుడూ రామరాజ్ కాటన్ దుస్తులనే ధరిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసిన విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు మాట్లాడుతూ రామ్ రాజ్ కాటన్ దుస్తులు ఎంతో హుందాగా ఉంటాయని అన్నారు. దేశంలోని దుస్తుల మార్కెట్లో రామ్ రాజ్ కాటన్ ఒక మంచి బ్రాండ్ గా నిలిచిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ భవానిపురం ప్రాంతంలో రామ్ రాజ్ కాటన్ షోరూమ్ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు . హుందా అయిన దుస్తులకు రామ్ రాజ్ కాటన్ మంచి పేరు పొందిందని ఆయన ప్రశంసించారు. రామ్ రాజ్ కాటన్ ఫౌండర్ అండ్ చైర్మన్ కె ఆర్ నాగరాజన్ ఆహుతులకు స్వాగతం పలికారు .మొదటి సేల్ ను పాపులర్ మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి విజయ్ కుమార్ కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# వారందరిది పొత్తు......వీరంతా కేంద్రానికి తొత్తు! అంతా కలిసి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు

- ముస్లిం రిజర్వేషన్ల రద్దు అన్యాయం? మోదీజీ మాటిస్తారా?
- వన్ టౌన్ అభివృద్ధికి జైభారత్ సరికొత్త ప్రణాళిక



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** పదేళ్ళగా రెండు ప్రధాన పార్టీలు ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టాయని జైభారత్ విజయవాడ పశ్చిమ అభ్యర్థి పోతిన వెంకట రామారావు విమర్శించారు. ఆంధ్ర ప్రదేశ్ ని రాజధాని లేని రాష్ట్రాన్నిచేశారని, ప్రత్యేక హోదా లేక ఇక్కడి యువతకు ఉపాధి కరువైందన్నారు. ఇపుడు ఓ మూడు పార్టీలు కలిశాయని, వీరిది పొత్తు అయితే, వారు కేంద్రానికి తొత్తు అని పేర్కొన్నారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు ఆదివారం ఉదయం వాగు వాగు సెంటర్, వించిపేట, రైల్వే కాలనీ, పంజా సెంటర్లలో బ్యాటరీ టార్చ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగులలో పోతిన రాము మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలన్నీ కేంద్రం పెత్తనంతో సాగుతున్నాయని విమర్శించారు. అంతా కలిసి రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం వద్ద తాకట్టు పెట్టేస్తున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగానే జైభారత్ ఎన్నికల బరిలో దిగిందని పోతిన వెంకట రామారావు చెప్పారు.

**ప్రధాని మోదీ విజయవాడకు వచ్చి ఏం చేస్తారు?..** విజయవాడకు వచ్చి ప్రధాని మోదీ ఏం చేస్తారని, ఆంధ్రప్రదేశ్ కు ఆయన ఆధ్వర్యంలో జరిగిన అన్యాయం సరిపోదా అని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల రద్దు చేస్తామనడం అన్యాయం కాదా? శంకుస్థాపన చేసిన అమరావతి రాజధానిని మార్చడం దారుణం కాదా అని నిలదీశారు. ఇపుడు ఎన్నికల ప్రచారం పేరుతో రాష్ట్రానికి వస్తున్న మోదీజీ వీటన్నింటిపై సమాధానం చెప్పగలరా? అని పోతిన రాము ప్రశ్నించారు. విజయవాడ పశ్చిమలో వ్యాపార వర్గాల సమస్యలపై జైభారత్ స్పందిస్తుందని, వారికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో మెట్ల నిర్మాణం, ఇళ్ళకు తాగునీటి సదుపాయం, పారిశుధ్యం మెరుగుపరుస్తామని పోతిన రాము హామీ ఇచ్చారు. స్థానిక రైల్వే కాలనీలలో సౌకర్యాలను కల్పిస్తామన్నారు.

# యాదవులకు అండగా ఉంటా - సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** యాదవుల కష్టసుఖాల్లో అండగా ఉంటానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. పశ్చిమ నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో భవానిపురంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆదివారం యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుజనా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యాదవులు విశ్వాసానికి మారుపేరని, వారిని ఆర్థికంగా ఉన్నత స్థానానికి తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని చెప్పారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సుజనాకు యాదవులు అందజేశారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. విద్య వైద్యం ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని అనుసంధానం చేసి మౌలిక వసతుల ప్రాధాన్యమే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యాదవ సామాజిక వర్గీయులను అన్ని విధాలుగా అండగా ఉంటానని, ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా దీవించి కమలం గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన వెంకటేశ్వరరావు, ఒంగోలు టీడీపీ పార్లమెంట్ పరిశీలకులు నూకసాని బాలాజీ, ఓబీసీ జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎలగల నూకానమ్మ, కోరాడ ఫౌండేషన్ అధినేత కోరాడ విజయ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, యాదవ సంఘం ప్రతినిధులు రవికృష్ణ కాకు, మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం - నారా బ్రాహ్మణి

**మంగళగిరి,మే 5 (వార్తాప్రభ) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ ఆవరణలోని ఎకో పార్క్ ను నారా బ్రాహ్మణి సందర్శించారు. వాకర్స్ తో ముఖాముఖి నిర్వహించారు. గడిచిన ఐదేళ్లుగా ఈ పార్క్ నిర్వహణకు తమ సొంత డబ్బులు పెట్టుకుంటున్నామని ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారంలేదని వాకర్స్ బ్రాహ్మణి దృష్టికి తీసుకొచ్చారు. పార్క్ ప్రవేశ రుసుము రద్దు చేయాలని,ట్రాక్ లు నిర్మించాలని, మంగళగిరిలో వాకర్స్ సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి షెడ్డు నిర్మించాలని వాకర్స్ కోరారు. సానుకూలంగా స్పందించిన బ్రాహ్మణి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎకో పార్క్ ను మరో కేబీఆర్ పార్క్ లా తీర్చిదిద్దుతామన్నారు.

# సిరిగలపల్లి లంకలో కన్నబాబు ప్రచారం



**కాకినాడ,మే 5 (వార్తాప్రభ) :** కరప మండలం, వేములవాడ పంచాయతీ పరిధిలోని, సిరిగలపల్లిలంకలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, రాబోయే ఎన్నికల్లో పింక్ బ్యాలట్ బాక్స్ లోని 1వ నంబర్ మరియు వైట్ బ్యాలట్ బాక్స్ లోని 2వ నంబర్ లలో ఉన్న ఫ్యాన్ గుర్తు పై తమ అమూల్యమైన 2 ఓట్లు వేయాలని కోరుతూ, ఎన్నికల ప్రచారంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి, వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు పాల్గొన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఘనస్వాగతం పలికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

# మజ్జిగ పంపిణీ చేసిన పట్టణ ఆర్యవైశ్య సంఘం



**విస్సన్నపేట,మే 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివబాజీ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి బద్రీనాథ్, శ్యామ్, సంతూర్ బాలు, యశోద సుందరావు, నాగుబండి రాఘవేంద్ర కృష్ణ, గంధం వెంకటేశ్వరావు, భువనేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గంగాంబికా సమేత ఆనందీశ్వర స్వామి వారి దేవస్థానంలో వైభవంగా ప్రథమ ధ్వజ వార్షిక వేడుకలు



**చెరుకుపల్లి,,మే 5 (వార్తాప్రభ) :** బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలోని గుళ్లపల్లి గ్రామంలో ని శ్రీ గంగాంబిక సమేత ఆనందీశ్వరి స్వామి దేవస్థానం లో ప్రథమ ధ్వజ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 7 గంటల నుండి గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి పూజలు, ధ్వజార్చన తదనంతరం స్వామివారికి మంత్రపుష్పము అత్యంత వైభవోపేతంగా జరిగింది. తదనంతరం బట్టు తిరుమలేశ్వర్రావు ద్రవ్య సహాయంతో పులిహోర ,మజ్జిగ పంపిణీ చేశారు. జరిగింది. ఈ కార్యక్రమంలో శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్యనారాయణ , పడితపు వెంకటరమణ , ఓగిరాల వీరాస్వామి , ఉల్లంగుంట సాంబశివరావు , జంపాని శ్రీనివాసరావు , ఉల్లంగుంట రామకృష్ణ , గుర్రం వెంకటేశ్వరరావు , అర్చకులు ప్రయాగ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికులుగా మారిన చిరు సైనికులు..

- జన సేన కండువా కప్పుకున్న వైసిపి కి చెందిన చిరు అభిమానులు



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురు చిరంజీవి అభిమానులు జనసేన లో చేరారు.. భవానిపురంలోని పశ్చిమ నియోజకవర్గ కూటమి కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయ కర్త అమ్మిసెట్టి వాసు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.. చిరంజీవి యువత నాయకులు కృష్ణ ప్రసాద్, శ్యాం ప్రసాద్ , జనసేన పార్టీ సమన్వయకర్త అమ్మి శెట్టి వాసు ఆధ్వర్యంలో చిరంజీవి అభిమానులు జనసేన లో చేరారు.. అమ్మి శెట్టి వాసు... పశ్చిమ లో ప్రస్తుతం వైసిపి లో ఉన్న ఒకడు రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచాడు అంటే అది మెగా పవర్.. ఇక్కడ అన్ని కులాలు ఉన్నాయి.. అందులో మెగా కులం అంటే అందరూ అంటారు.. మెగా అభిమానులంతా రాజకీయ నాయకులుగా మారాల్సిన సమయం వచ్చింది. జగన్ పాలనను ప్రశ్నించి, ఎదిరించిన నేత మన పవన్.. సొంత సొమ్మును ప్రజలకు ఖర్చు పెట్టింది కళ్యాణ్.. మెగా అభిమానులంతా ఒక్క తాటి పైకి వచ్చి కూటమి కి పని చేయాలి.. సుజనా చౌదరి అసెంబ్లీ కి వెళ్తే ఈ ప్రాంతం బాగుపడుద్ది. రానున్న రోజుల్లో పశ్చిమం మరింత అభివృద్ధి చెందుద్ది.. కూటమి గెలుపు పశ్చిమ నుంచే ఆరంభం.. కూటమి గెలుపు కోసం ఎన్నికల వరకు జన సైనికులు అందరూ కృషి చేయాలి.. అందరం నిస్వార్థంగా పని చేయాలి.. కార్యక్రమంలో సుజనా చౌదరి తనయుడు యలమంచిలి కార్తీక్, అమ్మి సెట్టి వాసు, లను గజమాల తో సత్కరించారు..చిరు అభిమానులు మధుమస్తాన్, సుగుణ బాబు, రేలంగి బాబ్జీ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## సండే స్పెషల్ వేడి వేడి చాయ్ తాగిస్తూ...తాగుతూ... ఓటర్లతో చిట్ చాట్





**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్ మండే పూడి చటర్జీ సారధ్యంలో.పశ్చిమ నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అసిఫ్ పర్యటనలో భాగంగా పులిపాటి వారి వీధి నందిపాటి వారి వీధి సమరంగ చౌక్ విజయ బేకరీ తదితర వీధుల్లో పుర ప్రముఖులు వ్యాపారస్తులను. ముఠావర్కర్ కూలీలతో కలిసి టీ త్రాగతాగారు. అదే విధంగా వారితో చిచ్చాట్ చేసి ఓట్లను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాల్సిందిగా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి చూసి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు.

## బిఆర్ఎస్,బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు...





**జవహర్ నగర్,మే 5 (వార్తాప్రభ) :** జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ మరియు బి ఆర్ఎస్ పార్టీల నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వీరంతా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మరియు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కార్పొరేటర్లు లావణ్య,మరియు సాయికుమార్, జవహర్ నగర్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం పలికారు.. మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకై ప్రతి ఒక్కరు ప్రచారంలో పాల్గొని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈగ శ్వేత రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు..

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తోటకూర వజ్రేష్ యాదవ్



**కీసర, దమ్మాయిగూడ,మే 5 (వార్తాప్రభ) :** దమ్మాయిగూడ మున్సిపల్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప కాలనీ సింధువనం నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలోకి చేరిన కొత్తకొండ సుధాకర్, మల్లికార్జున్, కొత్తకొండ శోభ, అల్లి సుధాకర్ రెడ్డి, అల్లి చంద్రిక రెడ్డి, మాధవి, పొద్దులి సురేష్, విష్ణు ప్రియ, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.తోటకూర వజ్రేష్ యాదవ్, చేతుల మీదుగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్పు రామారావు, జనరల్ సెక్రెటరీ ఏనుగు సంజీవరెడ్డి, గోవింద్ సింగ్,సంతోష్ గౌడ్,దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం



**నందవరం,మే 5 (వార్తాప్రభ) :** ఉమ్మడి టీడిపి సూపర్ సిక్స్ పథకాలపై టిడిపి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం తెదేపా మండల నాయకులు నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం పరిధిలో నందవరం మండలంలో ముగతి గ్రామములో ఆదివారం టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం ఉమ్మడి తెదేపా అభ్యర్థి బివి జయనాగేశ్వర రెడ్డి, కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి కురువ పంచలింగాల నాగరాజు, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఉమ్మడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందవరం మండల నాయకులు బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, క్లస్టర్ ఇంచార్జి ఖాశీం వలి, మండల కన్వీనర్ చిన్న రాముడు, రైస్ మిల్ నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్, ముగతి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు దావీదు, మాజీ సర్పంచ్ బాలరాజు,రామన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా!

- గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టీ .సేవకుమార్



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** తాను స్థానికుడనని ,గత 40 సంవత్సరాలుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోనే నివాసం ఉంటున్నానని ,తన ఎమ్మెల్యేగా గెలిపిస్తే ,ప్రతి ఒక్కరికి 24 గంటలు అందుబాటులో ఉంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ,ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టి. సేవకుమార్ అన్నారు. ఆదివారం ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నియోజవర్గంలోని చైతన్యపురి కాలనీ, కొరిటపాడు, గౌతమినగర్ ప్రాంతాలలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి స్వచ్ఛమైన, నీతిమంతమైన, ప్రజాహిత ధర్మ పాలన కోసం తన "విజిల్" గుర్తుకుఓట్లు వేసి గెలిపించాలని కోరారు. స్థానికులు చెప్పిన ప్రజా సమస్యలను నమోదు చేసుకున్నారు .ఎమ్మెల్యేగా గెలిపిస్తే తక్షణమే ప్రజా సమస్యలపై సత్వర చర్యలు చేపడతానన్నారు. రాష్ట్ర భవిష్యత్తును ,ప్రజల దృష్టిలో పెట్టుకుని నిజాయితీపరులను ఎన్నికల్లో ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు .రాష్ట్ర భవిష్యత్తు ఇప్పుడు మీరు వేసే ఓటు మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు .ప్రస్తుత సమాజ పరిస్థితులను రాజకీయ వ్యవస్థను నాయకులను తిట్టుకుంటూ ఉంటే ప్రయోజనం లేదని ఓటు వేసే సమయంలో ఏ ప్రలోభాలకు లొంగకుండా మంచివారికి ఓటు వేస్తే ,అన్ని వ్యవస్థలు తప్పకుండా బాగుపడతాయన్నారు .ప్రతి నియోజకవర్గంలో ఎంతో మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వారిలో మంచి వారు చాలామంది ఉంటున్నారని వారిని ఓటర్లు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ,మూడు పార్టీ అభ్యర్థులని చూసుకొని ఓటు వేస్తే పరిస్థితులు మారాలి ఆ న్నారు .పోటీ చేస్తున్న అందరి అభ్యర్థుల గురించి తెలుసుకొని ఓటు వేయాలని డాక్టర్ సేవ కుమార్ కోరారు. తాను నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తన బయోడేటాను ,తను నియోజకవర్గంలో గెలిపిస్తే ఏం చేస్తానో అన్నీ కూడా ప్రింట్ చేసి కరపత్రం రూపంలో అందించడం జరుగుతుందని ప్రజలందరూ ఆ కరపత్రాన్ని చదివి అధ్యయనం చేసి వాస్తవాలను గుర్తించి ఓటు వేయాలని డాక్టర్ టీ . సేవ కుమార్ విజ్ఞప్తి చేశారు .ప్రచార కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు సురేందర్ రెడ్డి .పి అన్వేష్ బాబు ,అమీర్, రమణ బాబు తదితరులు పాల్గొన్నారు .

## పంతం నానాజీ ని ఆశీర్వదించండి





**కాకినాడ రూరల్,మే 5 (వార్తాప్రభ) :** కరప మండలం నడకుదురు గ్రామంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీకి మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని నానాజీని తమ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం కో–ఆర్డినేటర్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పిల్లి.సత్యనారాయణమూర్తి అనంతలక్ష్మి, నానాజీ తనయుడు పంతం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యనే ఉంటాడు ప్రజలతోనే ఉంటాడు మా మంచి బుడ్డయ్య



**విస్సన్నపేట,మే 5 (వార్తాప్రభ) :** కులమత రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఎనీ టైం ఎనీ ప్లేస్ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య) అని సర్వత్రా అంటున్నారు. ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయాలంటే సర్వ సాధారణంగా కళ్యాణ మండపాలలో రాజకీయ నాయకులు ఏర్పాటు చేస్తూ ఉండటం సర్వ సాధారణంగా చూస్తేనే ఉంటాం. దానికి విరుద్ధంగా ప్రజల మనసు తెలిసిన మహా దొడ్డ మనసు కలిగిన బుడ్డయ్య గతవారం నరసాపురం గ్రామంలో దళిత సామాజిక వర్గ ప్రజానీకానికి దళితువాడలోను ఆదివారం రాత్రి ఉప్పర సామాజిక వర్గానికి చెందిన 300 కు పైగా కుటుంబాలకు ఉప్పర సామాజిక వర్గాల కుటుంబాలతో మమేకమై వారి నివాస స్థలాలలోనే ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయటం ప్రజల మనసు దోచిన ఏకైక నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. సర్వ సాధారణంగా ఆత్మీయ సమావేశాలకి వ్యయప్రయాసలతో ఎవరో ఒకరు కుటుంబంలో హాజరు కావడం జరుగుతూ ఉంటుంది దానికి భిన్నంగా సంబంధిత కుటుంబాలు అధికంగా నివాసం ఉండే ప్రాంతాలలో ఈ విధమైన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో రాజకీయ కారణాలతో సంబంధం లేకుండా మహిళలు పురుషులతో పాటు బడికి వెళ్లే పిల్లలు కూడా భోజన కార్యక్రమాలలో సంతృప్తిగా విందు ఆరగించేందుకు అవకాశం ఉంటుందని తద్వారా కుటుంబాల యావత్తు సంతోషకరంగా ఉంటాయని అందరూ అనుకుంటున్నారు. కోట్లు ఆస్తి ఉన్న లాభాపేక్షతో అడుగులు వేసేవారు ఉండే ఈ రోజులలో మంచిగా మారుపేరుగా ప్రజలతో మమేకమై వారికి ఏ కష్టం వచ్చినా మన బుడ్డె ఉన్నాడు అని భరోసా దీవించే మనసున్న మంచి మనిషి ఆర్ బిఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు కావటం బ్రాహ్మణ వంశానికే తలమానికమని 1000 నోళ్ళ పొగుడుతున్నారు . ఈ కార్యక్రమంలో ఉప్పర సామాజిక వర్గ పెద్దలు

## మీకు తోడుగా వుంటా...మీ సమస్య పరిష్కరిస్తా

- విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ (చిన్ని



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** 56వ డివిజన్ లో కేశినేని శివనాథ్ పర్యటనలో ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానని విజయవాడ ఎమ్ పి రైల్వే స్థలాల్లో నివసిస్తున్న వారికి హామీ ఇచ్చారు. విజయవాడ ఓల్డ్ రాజరాజేశ్వరి పేటలో గత 40 ఏళ్ల నుంచి రైల్వే స్థలంలో ఇళ్లు ఏర్పాటు చేసుకుని నివాసం వుంటున్న నివాసితులను టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ ఆదివారం కలిశారు. కేశినేని శివనాథ్ తో పాటు బిజెపి పశ్చిమ నియోజకవర్గ సుజనా చౌదరి తనయుడు యలమంచిలి కౌశిక్ కూడా పాల్గొన్నాడు. క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు ఆధ్వర్యంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైల్వే స్థలంలోని వారి ఇళ్ల తొలగించుకుండా చూస్తామని..ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఎన్నికల ఫలితాల లోపు ఎవరైనా ఇబ్బంది పెడితే...డి.ఆర్.ఎమ్ తో మాట్లాడతానని ధైర్యం చెప్పారు. మీ సమస్య రాష్ట్ర పరిధిలోకి రాదని, కేంద్రం పరిధిలోకి వస్తుందని, అక్కడ కేంద్రరైల్వే శాఖాధికారులతో మాట్లాడతానని చెప్పారు.సుజనా చౌదరి సహకారంతో ప్రధాన మంత్రి మోదీ దగ్గరికి ఈ సమస్యను తీసుకువెళతానన్నారు. రైల్వే స్థలంలో వుంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని స్థానికులకి మాట ఇచ్చారు. అలాగే ఏ సమస్య వచ్చినా అండగా వుంటానని తెలియజేశారు. అలాగే ఈ డివిజన్ లో వున్న మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా ఏర్పాటు చెప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎమ్.ఈశ్వర్, మాజీ ప్రెసిడెంట్ సందక సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్ సుందర్, పార్టీ నాయకులు దుర్గాప్రసాద్, ఈశ్వరకుమార్, వెంకీ లతోపాటు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థులు రోడ్ షో



**కృత్తివెన్ను,మే 5 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలో ఆదివారం నాడు ఉమ్మడి పార్టీల రోడ్ షో ఉమ్మడి పార్టీలకు చెందిన నాయకుల, కార్యకర్తల మరియు అభిమానుల మనసులకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చినట్లయిందని ఉమ్మడి పార్టీ వర్గాలు నిర్ధారణకు వచ్చాయి. ఆదివారం జరిగిన రోడ్ షోలో ఉమ్మడి పార్టీల మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి బాలశౌరి, మరియు పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణ ప్రసాద్ లు పాల్గొని ఆయా పార్టీ వర్గాల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. గరిశపూడి నుంచి ప్రారంభమైన రోడ్ షో లక్ష్మీపురం,పోడు,తాడివెన్ను, పెద్ద గొల్లపాలెం , నిడమర్రు, ఒర్లగొంది తిప్ప, పడతడిక,అడవిదొడ్లు, దండుదారి, చిన్న గొల్లపాలెం, పల్లిపాలెం తదితర గ్రామాలలో కొనసాగినది. ఉమ్మడి పార్టీల అభ్యర్థులను అత్యున్నత మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఓటర్లందరినీ అభ్యర్థించడం జరిగింది. ఈ రోడ్ షోలో 2600 బైక్ లతో రమారమి 4000 మంది ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,పాల్గొన్నారు. రోడ్ షోలో పాల్గొన్న పార్లమెంట్ అభ్యర్థి బాలశౌరి మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం ఉమ్మడి పార్టీలదేననీ, రాష్ట్ర ప్రజలందరికీ మంచి రోజులు రాబోతున్నాయని, నిరంకుశత్వ పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విముక్తి కాబోతుందని, వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల్లో జగన్ అన్ని వ్యవస్థల్ని భ్రష్టు పట్టించాడని, నా ఎస్సీ, నా ఎస్ టి, నా బీసీ అని చెప్పి, ఎస్సీ, ఎస్టీ, బీసీల సబ్ ప్లాన్లు అన్నిటిని నిర్వీర్యం చేసి, సబ్సిడీ పథకాలు అన్నిటిని తొలగించి, ఆ నిధులన్నిటిని తప్పు త్రోవ పట్టించి, డబ్బులు దుబారా చేశాడని, సలహాదారులని చెప్పి వారికి కోట్లు కుమ్మరించి, ఖజానాను ఖూనీ చేశాడని జగన్ పై ధ్వజమెత్తారు. ఈ రోడ్ షోలో ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇరువురి అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు.

## క్రీస్తు దీవెనలు అందరికీ ఉండాలి -కేశినేని శ్రీదేవి

- ఇస్లాం పేట చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు



**విజయవాడ పశ్చిమ,మే 5 (వార్తాప్రభ) :** ఏసుక్రీస్తు యువతకు ప్రత్యేక సందేశం ఇచ్చారని, దాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి శాంతి, ప్రేమకు నిలయంగా వుంటూ జీవించాలని కేశినేని శ్రీదేవి అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ ఇస్లాం పేటలోని పెద్ద సత్తార్ వీధిలో గల సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ ప్రార్థనల్లో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ సు క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ త్యాగనిరతితో సమాజానికి మేలు చేయాలన్నారు. ఆయన ప్రబోధాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం ముందుకు సాగాలని తెలిపారు. ప్రేమ, క్షమాగుణం, సేవా గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, 35వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ బుదాలి నందకుమారి పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలి

- ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు



**నిజాంపేట్,మే 5 (వార్తాప్రభ) :** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రణీత్ ప్రణవ్ యాంటీలియా, రెయిన్బో కాలనీ, కె ఆర్ సి ఆర్ కాలనీలలో ఆదివారం పర్యటించి ఇంటింటికి తిరుగుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేంద్ర విజయాన్ని కాంక్షిస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి నవభారత నిర్మాత నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమం లో71 బూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, 72 బూత్ ప్రెసిడెంట్ విజ్ఞాన్ రెడ్డి, సునీల్ రెడ్డి, బెల్లంకొండ శ్రీనివాస్, వంశీ కిరణ్, భారతి, బాబురావు, శ్రీకాంత్ రాజన్, నాగేశ్వరరావు, సతీష్ అబ్బరాజు, రమణ, ప్రసాద్ పాల్గొన్నారు.

## అమిత్ షా సభకు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లిన భాజపా కార్యకర్తలు



**దుండిగల్,మే 5 (వార్తాప్రభ) :** ఈనెల మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్ని కలను పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ నుండి పెద్ద ఎత్తున భాజపా కార్యకర్తలు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరగనున్నఅమిత్ షా సభకు బయలుదేరి వెళ్ళారు. సభా కార్యక్రమంలో దుండిగల్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు నడికట్ల రోజా పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా రాచూరి ఫౌండేషన్



**కంకిపాడు,మే 5 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో పులి రామారావు నగర్ లో శనివారం రాత్రి అనారోగ్యంతో సన్నెల మల్లయ్య అనే బుద్ధుడు మృతి చెందారు. మృతుడి కుటుంబం ఆర్థికంగా బలహీనంగా ఉండడంతో కంకిపాడు ఉపసర్పంచ్, రాచూరి ఫౌండేషన్ అధినేత రాచూరి చిరంజీవి మృతదేహానికి నివాళులు అర్పించి. మృతుని కుటుంబాన్ని పరామర్శించి మట్టి ఖర్చులు నిమిత్తం 10,000 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ నిరుపేదలకు అండగా రాచూరి ఫౌండేషన్ ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.

## ఈటల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి : భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్,మే 5 (వార్తాప్రభ) :**పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్ రెడ్డి నగర్ ఫేస్–1/ ఫేస్–2, ఎం.ఎన్ రెడ్డి నగర్ ఈస్ట్/వెస్ట్, వెంకన్న హిల్స్ ఫేస్ –1/ఫేస్ –2 లలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొని మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కాలనీ సభ్యులని కోరారు.

# భారీగా పట్టుబడ్డ తెలంగాణ మద్యం

- రూ.30లక్షల విలువైన మద్యం సీజ్ చేసిన ఎస్ ఈ బి పోలీసులు
- ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన ఎస్ ఈ బి పోలీసులు






**మైలవరం,మే 5 (వార్తాప్రభ) :** మామిడి తోటలో అక్రమంగా డంపు చేస్తున్న తెలంగాణ మద్యాన్ని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సాధారణ ఎన్నికల దృష్ట్యా కొందరు తెలంగాణ నుంచి మద్యాన్ని తెచ్చి మామిడి తోటల్లో డంప్ చేస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్ ఈ బి పోలీసులు నిఘా పెట్టి డంప్ చేస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకొని అక్రమ రవాణా కు పాల్పడిన ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఆదివారం తెల్లవారుజామున మైలవరం మండలం అనంతరం, రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామ పంచాయతీ శివారు రెడ్డికుంట లోని మామిడి తోటలో డంప్ చేస్తున్న మధ్యాన్ని ఎస్ ఈ బి పోలీసు లు మైలవరం కార్యాలయానికి తరలించారు.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఈబి అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్నెండెంట్ సి.భార్గవ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధి కారుల ఆదేశానుసారం సార్వత్రిక ఎన్నిక లను దృష్టిలో పెట్టుకొని అక్రమ మద్యం రవాణాపై నిఘాను కట్టుదిట్టం చేశామ న్నారు.తమకు అందిన నిర్దిష్టమైన సమాచారం మేరకు మైలవరం మండలం అనంతరం గ్రామంలో ఎన్నికల్లో పంపిణీ చేసేందుకు డంప్ చేసిన 150 ఎన్ డి పి మద్యం కేసులను ఎస్ ఈ బి ఎస్సై లు,సిబ్బంది దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు.పట్టుబడ్డ నిందితులు ఇచ్చిన సమచారం మేరకు రెడ్డిగూడెం మండలం రెడ్డికుంట గ్రామం లోని ఒక మామిడి తోటలో డంప్ చేసిన 250 మద్యం కేసులతో కలిపి మొత్తం 400 మద్యం బాక్సులను సీజ్ చేశామ న్నారు.వీటి విలువ దాదాపు 30 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. మద్యం తరలిస్తున్న ఒక అశోక్ లెల్యాండ్,షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ దాడిలో మద్యంతో సంబంధం ఉన్న ఐదుగురు నిందితులు చేబ్రోలు రాజు, కారంకూల కేశవ, విసనపల్లి రాంబాబు, పొట్లపు అంజిబాబు, చిన్ని దుర్గా రావు లను అదుపులోకి తీసుకొని పూర్తి స్థాయిలో విచారిస్తున్నామని వెల్లడించారు.ఈ ఐదుగురు రెడ్డి గూడెం మండలం నకు చెందినవారేనని భార్గవ్ తెలిపారు. భారీ ఎత్తున మధ్యాన్ని పట్టుకోవడంలో ఎస్సై లు,సిబ్బంది పనితీరును అభినందించా రు.ఈ దాడుల్లో ఎస్ ఈ బి సిఐ ఐ. నాగవల్లి,ఎస్సైలు రమాదేవి,సుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారని తెలియజేశారు.

# యార్లగడ్డ సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరిన ప్రముఖులు




**హనుమాన్ జంక్షన్,మే 5 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అధికార పార్టీ నుంచి పెద్ద ఎత్తున వలసలు టీడీపీకి కొనసాగుతున్నాయి. ఇప్పటికే వైసీపీ కీలక నేతలు చాలా వం-కూ గట్టు దాటేశారు. ఇప్పుడు కింది స్థాయి నేతల వంతు వచ్చేసింది. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా వం-సబెట్టి టీడీపీలో చేరుతున్నారు. సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం తప్ప అభివృద్ధి తెలియని జగన్ ప్రభుత్వం ఈసారి కుప్పకూలడం ఖాయమని భావిస్తున్న నేతలంతా ఆ పార్టీకి దూరమవుతున్నారు. ఈ క్రమంలో గన్నవరం బిళ్ళనపల్లి గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు అవిర్నేని సోమేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు యార్లగడ్డ సమక్షంలో పలువురు వైసిపి నేతలు తటకలూరి తాతారావు, కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ వెలవెల రామకృష్ణ గ్రామ సర్పంచ్ కలపాల వెంకటేశ్వరరావు, మరియు తదితరులు కిలక నేతలు వైసిపి నుండి టిడిపి పార్టీలో చేరారు. బాపులపాడు ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు భారీ మెజార్టీతో గెలవటం ఖాయమని అన్నారు.కక్షపూరిత రాజకీయాలకు గన్నవరం నియోజకవర్గ ప్రజలకు తప్పకుండా గుణపాఠం చెబుతారనన్నారు. నిజమైన వైసీపీ శ్రేణులంతా ఐదేళ్లుగా వల్లభనేని వంశీ తీరుతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తన శక్తివంచన లేకుండా యార్లగడ్డ వెంకట్రావు గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తపల్లి గ్రామం నుండి కూడా టిడిపి లోకి చేరికలు జరిగాయి. టిడిపిలోకి చేరగా యార్లగడ్డ వెంకట్రావు వారికి కండువా వేసి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, చలమలశెట్టి రమేష్ బాబు, దయాల రాజేశ్వరరావు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీని దించుదాం టిడిపిని గద్దెనెక్కిద్దాం

- ప్రకటించిన దళిత నేతలు



**పెడన,మే 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వైసిపి పరిపాలనకు చరమగీతం పాడవలసిన సమయం ఆసన్నమైందని పలువురు దళిత నాయకులు ప్రకటించారు. సమత సనికి దళ్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అవగాహన సదస్సుల నేపథ్యంలో ఆదివారం నాడు పెడన పట్టణంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. సైనిక్ ధరలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైసిపి పాలనలో రాష్ట్రంలో ఎస్సీ,ఎస్ టీ బిసి మైనారిటీలకు అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీలను చంపిన నాయకులకు జగన్మోహన్ రెడ్డి ఉన్నత పదవులను కట్టబెట్టారని ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి జగన్ మీద 15 వేల కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధం ద్వారా జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ షిండే మాట్లాడుతూ శాఖల మీద కనీస అవగాహన లేని వారికి జగన్ మోహన్ రెడ్డి మంత్రి పదవులను కట్టబెట్టారని విమర్శించారు. టిడిపి ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి గోపి నాగబాబు మాట్లాడుతూ దళితులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ను మూడు ముక్కలుగా విడగొట్టి నిధులు కేటాయించలేదని అన్నారు. ఇక ఈ సమావేశంలో టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు చిన్నబాబు పట్టణ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కమ్మగట్టి వెంకటేశ్వరరావు దళిత నాయకులు జలదుల ఏడుకొండలు ఖండవల్లి ఏడుకొండలు తెనాలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# గుడివాడను అభివృద్ధి చేసి తీరుతాం -వెనిగండ్ల సుఖద





**గుడివాడ,మే 5 (వార్తాప్రభ) :** పుట్టిన నేలను అన్ని విధాలుగా ఆదుకోవాలనే తలంపుతోనే తన భర్త వెనిగండ్ల రాము గుడివాడ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రని ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన గుడివాడను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని వెనిగండ్ల సుఖద అన్నారు. ఆదివారం స్థానిక వలివర్తిపాడు రోడ్డు లోని మౌలాలీ షాపు వద్ద నుండి పార్టీ నాయకులు షేక్ ముజాహిద్, షేక్ సర్కార్, జానీ షరీఫ్, జబీన్లతో కలసి 10, 11 వార్డులో వెనిగండ్ల సుఖద, అమె కుమారైలు ప్రణితి, ప్రతుషలు ముస్లీం మైనార్టీ మహిళలతో కలసి వెనిగండ్ల రాము, వల్లభనేని బాలశౌరీ గుర్తులైన సైకిల్, గ్లాసు గుర్తులకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. తొలుత షాహే నూరు జెండా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెనిగండ్ల బావ కోడూరు డేవిడ్రాజు, దేవరపల్లి వినయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకం కావాలి - బొడ్డు నోబుల్



**కైకలూరు,మే 5 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, సీతనపల్లి, సోమేశ్వరం గ్రామాలలో గడప గడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీలు లో సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులు ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీతనపల్లి ,సోమేశ్వరం గ్రామాలలోప్రతి గడపను సందర్శించి వారి సమ-స్యలు తెలుసుకుంటూ మీ గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామస్థులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు బొడ్డు నోబుల్ అభిమానులు పాల్గొన్నారు.

# కె.టి.ఆర్. కళాశాల కార్యదర్శి, థియేటర్ పార్టనర్ నరసారెడ్డి మృతి -సోమవారం అంత్యక్రియలు



**గుడివాడ,మే 5 (వార్తాప్రభ) :** కే.టి.ఆర్. మహిళా కళాశాల ప్రధాన కార్యదర్శి, గోపాలకృష్ణ (సింధూర) థియేటర్ పార్టనర్, ప్రముఖ వ్యాపారవేత్త తుమ్మూరు వెంకట నరసారెడ్డి (60) అనారోగ్యంతో ఈ నెల 3వ తేదీన దివంగతులయ్యారు. ఆదివారం ఉదయం నరసారెడ్డి భౌతికదేహాన్ని స్థానిక శాసనసభ్యులు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), వైఎస్సార్ సీ.పీ. రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, కొడాలి నాగేశ్వరరావు (చిన్ని) లు మరియు జనార్ధనపురం గ్రామ ప్రమ-ఖులతో పాటు గుడివాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నటరాజు తదితరులు సందర్శించ, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. సోమవారం ఉదయం గుడివాడలో అంత్యక్రియలు జరుగనున్నాయనీ నరసారెడ్డి వియ్యంకుడు జి 3 సింధూర థియేటర్ అధినేత పద్మారెడ్డి తెలిపారు.

# పవన్ -సభ'ను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ, జనసేన పార్టీ నాయకులు




**గుడివాడ,మే 5 (వార్తాప్రభ) :** శనివారం గుడివాడలో జరిగిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ రోడ్ షోకు, నెహ్రూ చౌక్లో జరిగిన విజయభేరీ సభకు తరలివచ్చిన ప్రజలను చూస్తుంటే టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము, జనసేన పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరీలు అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమనీ టీడీపీ పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఏలూరు రోడ్డు లోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దింట్యాల, మజ్జిలు మాట్లాడుతూ నాయకులనుండి ఏమి ఆశించకుండ నిస్వార్ధంగా అభిమానంతో తరలివచ్చిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ సభకు ఎండను సైతం లేకచేయకుండ ప్రజల నుండి వచ్చిన విశేష స్పందన చూసి వైసీపీలో వణుకు పట్టుకుందన్నారు. సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యదర్శి శాయన రాజేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం జయప్రదం చేసిన, కలిసివచ్చిన ప్రతి ఒక్క తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు సహాకరించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు వేమూరి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కోలవెన్నులో పాము కాటుతో యువకుడు మృతి



**కంకిపాడు,మే 5 (వార్తాప్రభ) :** గుర్తు తెలియని పాముకాటుతో యువకుడు మృతి చెందిన సంఘటన కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్.ఐ సందీప్ తెలిపిన వివరాలు ప్రకారం కోలవెన్ను గ్రామంలో అద్దెపూరి గుడిసెలో ముగడ గంగులు నివాసం ఉంటున్నారు ఇతనికి ఒక కొడుకు ఒక కూతురు, కొడుకు లోకేష్ వయస్సు 17సం,లు, ఉయ్యూరు లోని కృష్ణ చైతన్య కాలేజీలో చదువుతూ సెలవు నిమిత్తం ఇంటికి వచ్చారు, శనివారం ఇంట్లోవాళ్లు తల్లిదండ్రులు కూలి పనులకు వెళితే,లోకేష్ ఇంటి వద్దనే ఉండి మధ్యాహ్న సమయంలో నిద్రిస్తున్న సమయములు గుర్తు తెలియని పాము కాటు వేయడంతో లోకేష్ శరీరంలో ఇబ్బందికరంగా ఉండడంతో లోకేష్ వెంటనే తండ్రికి ఫోన్ చేశారు. తండ్రి వచ్చి కంకిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స నిమిత్తం తీసుకువెళ్లగా, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ లోకేష్ ఆదివారం మృతి చెందారు. హాస్పిటల్ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాకాని బాబు అరుణ దంపతులు సహకారంతో సామూహిక సత్యన్నారాయణ స్వామి వారి వ్రతములు



**హనుమాన్ జంక్షన్, మే 5 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతుల సహకారంతో ఆదివారం ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతములు వైభవంగా జరిగాయి. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు చక్రావదానుల సీతారామ చార్యులు నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతి నెల రమా సహిత సత్యన్నారాయణ స్వామి వారి వ్రతములు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సామూహిక వ్రతములు ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతులు నిర్వహిస్తున్నారు.



గుడివాడ నియోజకవర్గం లక్ష్మీ నగర్ కాలనీ లో తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ గుత్త శివరామకృష్ణ (చంటి) తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ గెలుపు కాంక్షిస్తూ గడప గడపకు ప్రచారం చేస్తున్న దృశ్యం. బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరీ గారికి గ్లాసు గుర్తుపై ఓటు వేసి అలాగే తెలుగుదేశం పార్టీ గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుచూ ప్రచారం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు ఆరేపల్లి పృథ్వీ, పామర్తి రాంబాబు, సుబ్రమణ్యం, మామిడి సింహాచలం, కుప్పిలి ప్రసాద్, రాజనాల సురేష్, పాపారావు గెలిపించవలసిందిగా కోరుచు ప్రచారం చేయడం జరిగింది.

-గుడివాడ,మే 5 (వార్తాప్రభ) :

# ముగిసిన క్రైస్తవుల సహాయమాత దేవాలయం స్వర్ణోత్సవాలు

- మైలవరం క్రైస్తవుల సహాయమాతా... మా కొరకు ప్రార్ధించమ్మా-జోసఫ్ రాజారావు




**మైలవరం,మే 5 (వార్తాప్రభ) :** స్థానిక శాంతినగర ఆర్ సియం చర్చి విచారణ ప్రాంగణంలో గత మూడు రోజులుగా జరుగుతున్న క్రైస్తవుల సహయమాత దేవాలయ 50 వసంతాల (గోల్డెన్ జూబిలీ)మహోత్స వాలు ఆదివారం 3 వ రోజు ఘనంగా మ-ుగిశాయి.ఆఖరి రోజు స్వర్ణోత్సవాలకు విశిష్ట అతిథి గా విజయవాడ పీఠాదిపతి శ్రీ శ్రీ శ్రీ మహాఘన 'తెలగతోటి జోసఫ్ రాజారావు' హాజరయ్యారు.ఈ సందర్భంగా జోసఫ్ రాజారావు ప్రసంగిస్తూ ఈ మైలవరంలో అలనాడు అనగా 1974 సంవత్సరంలో అప్పటి విచారణ గురువుగా దివంగత బిషప్ మాథ్యు చేరియన్ కున్నెల్ అడవిగా ఉన్న ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచిన్నట్లు తెలియజేశారు.మొదటిగా కొండపల్లి,ఆ తర్వాత చంద్రగూడెం తదుపరి మైలవరం విచారణగా ఏర్పరచి 1974 సంవత్సరంలో ఈ విచారణ దేవాలయన్ని నిర్మాణం చేసి క్రైస్తువుల సహాయమాత విచారణ పేరుమీదుగా నేటికి కొనసాగుతూ 50 వసంతాలు పూర్తిచేయబడిందని వెల్లడించారు.అలాగే 1974 నుంచి ఈ నాటి వరకు పరిశుద్ధ కన్యమరియమ్మ - శ్రీసభ మాతగా, లోక్ రక్షకుడైన యేసు ని కన్నతల్లిగా,శ్రీ సభ రక్షణ చరిత్రలో తన కుమారుని ద్వారా తన్ను ప్రార్ధించి న - మధ్యస్థ ప్రార్ధన విన్నపాలను స్వీకరించి భక్తుల మొరలు ఆలకించి ఈ దేవాలయం ద్వారా అందరిని దీవిస్తూ, ఆశీర్వదిస్తుందని అన్నారు.తనను వేడిన వారిని ఎవ్వరిని చెయ్యి విడువక తప్పక ఆ సహాయమాత సహాయం చేస్తుందని తెలిపారు.అలాగే ఈ దేవాలయ నిర్మాణం ప్రతిష్టకావించుటకు ఎందరో గురువులు,మరకన్యలు, సంఘ విశ్వాసులు వారి త్యాగ ఫలితమే వారి శ్రమకు ఫలితమే ఈ విచారణ అని స్పష్టంచేశారు.ఈ సందర్భంగా దేవాలయ, విచారణ ఏర్పాటులో శ్రమించిన ప్రతి ఒక్కరిని గుర్తు చేసుకున్నారు.గతంలో ఇక్కడ పనిచేసిన మత గురువులను ఘనంగా సన్మానించారు.విచారణ గురుశ్రీ కె. అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ గోల్డెన్ జూబిలీ మహోత్సవ వేడుకలు తాను పనిచేస్తున్ని సమయంలో జరపటం మహానందమని అన్నారు.150 మంది బాల బాలికలకు తొలిసారిగా దివ్య సత్ప్రసాదం బిషప్ అందించారు.ఈ స్వర్ణోత్సవాల కార్యక్రమంలో సమిష్టి దివ్య పూజబలిలో గురువులు పాల్గొన్నారు.50 వసంతాల స్వర్ణోత్సవా ల ఆఖరి రోజు హాజరైన సుమారు 1500 మంది విశ్వాసులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188